ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
08-10-2024
మంగళవారం
మల్కాజిగిరి
ంచిక : 34 | పేజీలు : 8 | వెల : 4
టర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB
జయభేరి




## ఓటును వినియోగించుకోనున్న సునీత విలియమ్స్

**- జయభేరి, న్యూ డిల్లీ, అక్టోబర్ 7:**

నాసా ఆస్ట్రోనాట్ సునీత విలియమ్స్ చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. త్వరలో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆమె తన ఓటును అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి వినియోగించుకోనున్నారు.బోయింగ్ సంస్థ ఈ ఏడాది జూన్‌లో చేపట్టిన స్టార్‌లైనర్ స్పేస్ మిషన్ ద్వారా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ ఐఎస్ఎస్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. అయితే తిరుగు ప్రయాణంలో బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతిక లోపం తలెత్తటంతో వ్యోమగాములు అంతరక్షింలోనే ఉండిపోవాల్సి

...మిగతాది 2 లో

# మోడీతో మాల్దీవ్ అధ్యక్షుడు భేటీ



**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 7:**

మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జూ భారత పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలోనే మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య ద్వైపాక్షి చర్చలు జరిగాయి. హైదరాబాద్ హౌస్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాల్దీవుల్లోని హనిమధూ అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వేను ప్రధాని నరేంద్ర మోదీ , మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జూ ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. అదే సమయంలో రూపే కార్డు ద్వారా చెల్లింపు మాల్దీవులలో ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోదీ, మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జూ తొలిసారిగా ఇలాంటి లావాదేవీలకు శ్రీకారం చుట్టారు.మాల్దీవుల మధ్య సంబంధాలు శతాబ్దాల నాటివి అని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశం మాల్దీవులకు అత్యంత సన్నిహిత పొరుగు, సన్నిహిత మిత్రుడు అన్నారు. నైబర్‌హుడ్ ఫస్ట్ పాలసీ, సాగర్ విజన్‌లో

...మిగతాది 2 లో



2 లో

# తెలంగాణకు న్యాయం కావాలి



**భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు రూ. 11,713.49 కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వారిని ఢిల్లీలో కలిసి వరద నష్టంపై సమగ్రమైన నివేదికను అందించి తగిన విధంగా ఆదుకోవాలని కోరారు. అలాగే, తెలంగాణలో వామపక్ష తీవ్రవాద ప్రభావం, పెండింగ్ లో ఉన్న రాష్ట్ర పునర్విభజన సమస్యలు, రాష్ట్రానికి ఐపీఎస్ ల కేటాయింపు వంటి పలు అంశాలపై అమిత్ షాతో చర్చించి సహకరించాలని కోరారు.**



## బీఓబీ గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా సచిన్

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ).. సచిన్ టెండుల్కర్‌ను గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. సచిన్ భాగస్వామ్యంతో అంతర్జాతీయంగా అత్యంత విశ్వసనీయ బ్యాంకుల్లో ఒకటిగా బీఓబీ నిలుస్తుందని బీఓబీ దేబదత్త చంద్ ఈ సందర్భంగా అన్నారు. అలాగే బీఓబీ మాస్టర్‌స్ట్రోక్ సేవింగ్స్ అకౌంట్ పేరుతో ప్రీమియం బ్యాంక్ ఖాతాను బ్యాంక్ ప్రారంభించింది. ప్రస్తుతం బీఓబీ 17 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

# టీడీపీ గూటికి తీగల, మల్లారెడ్డి..?



**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 7:**

తెలంగాణలో రాజకీయా మరోసారి హీటెక్కే న్యూస్ ఇది. ఇప్పటి వరకు సైలెంట్‌గా ఉన్న టీడీపీని పరుగులు పెట్టించే చర్యలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబుతో తెలంగాణలో చురుగ్గా ఉన్న నేతలు సమావేశమవుతున్నారు. చాలా రోజుల క్రితం బాబూ మోహన్ లాంటి వాళ్లు సమావేశమయ్యారు. ఇప్పుడు మరికొందరు హైదరాబాద్ నేతలు భేటీ కావడంతో ఆసక్తి నెలకొంది. ఈ ఉదయం టీడీపీ అధినేత చంద్రబాబుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి సమావేశమయ్యారు. మరో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కూడా ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం మాట్లాడిన నేతలు కీలక వ్యాఖ్యలు చేశారు. తన ఇంట్లో జరిగే పెళ్లి వేడుకకు

...మిగతాది 2 లో



# వంద కోట్లు కట్టాల్సిందే

## ఇవాళ కోర్టుకు సురేఖ

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 7:**

కొండా సురేఖపై వేసిన పరువు నష్టం కేసులో నాగార్జున మంగళవారం కోర్టుకు హాజరై తన స్టేట్ మెంట్ రికార్డు చేయనున్నారు. సోమవారం జరిగిన విచారణ నాగార్జున తరపు న్యాయవాదులు నాంపల్లి కోర్టులో వాదనలు వినిపించారు. నాగార్జునతో పాటు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేయాలని పిటిషనర్ తరపున న్యాయవాది కోర్టును కోరారు. నాగార్జున కుటుంబంపై తెలంగాణ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రమైన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్ కన్వెన్షన్ ను కూల్చి వేయకుండా ఉండాలంటే సమంతను పంపాలని కేటీఆర్ డిమాండ్ చేశారని దానికి నాగార్జున అంగీకరించినా సమంత అంగీకరించకుండా విడాకులు తీసుకున్నారని కొండా సురేఖ ఆరోపించారు. ఆ విదంగా నాగచైతన్య, సమంత విడాకులకు కేటీఆర్ కారణం అని ఆరోపించారు. మొత్తంగా ఆమె కేటీఆర్‌ను టార్గెట్ చేయాలనుకున్నప్పటికీ అది గురి తప్పి నాగార్జున కుటుంబంపై బాంబులా పడింది. ఇవి పరువు తక్కువ ఆరోపణలు కావడంతో నాగార్జున మొదట క్షమాపణలు చెప్పాలని పరువు నష్టం పిటిషన్ దాఖలు చేశారు. తర్వాత మనసు మార్చుకున్నారు. రూ. వంద కోట్లకు కేసు వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున అసంతృప్తి వ్యక్తం చేశారు. క్షమాపణలు చెప్పినా వదిలి పెట్టే ప్రసక్తే లేదని చెబుతున్నారు. మరో వైపు చిత్ర పరిశ్రమ తీరుపై టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రి పొన్నం ప్రభాకర్

...మిగతాది 2 లో

# పరకాలలో నిషేధిత గుట్కాల అమ్మకాలు

**జయభేరి, వరంగల్ :**

ఇనుప కండరాలు ఉక్కు నరాలు కలిగిన యువత దేశానికి అవసరమని వివేకానందుడు చెప్పిన మాటలు స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుట్కాలను నిషేధించి యువతను సత్ప్రవర్తన కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో చేపట్టిన చర్యలు క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. పరకాల డివిజన్లో నిషేధిత గుట్కాలతో పాటు గంజాయి లాంటి మత్తు పదార్థాలు యువతను పీల్చుకుచేస్తున్నాయి. ఐనా ఇవేమీ పట్టనట్లు పోలీసులు మామూళ్ల మత్తులో తూలుతున్నారని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇటీవల కొందరు యువకులు పరకాలను కేంద్రాన్ని చేసుకొని గంజాయి విక్రయాలు జరుపుతున్న యువకులను టాస్క్ ఫోర్ట్ పోలీసులు వలపన్ని పట్టుకొని కేసులు నమోదు చేసిన

...మిగతాది 2 లో



# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణలో కుటుంబాల సమాచారం మొత్తం ఒక డిజిటల్ కార్డులు నిక్షిప్తం చేసి అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన కసరత్తు పూర్తయింఇ. పైలట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలోని 117 నియోజకవర్గాల్లో మూడు గ్రామాలు, రెండు మున్సిపల్ వార్డుల్లో సర్వే చేపట్టారు. ఈమేరకు ఇంటింటికీ వెళ్లిన బృందాలు ఫ్యామిలీ వివరాలు, ఆదాయం, ప్రభుత్వ పథకాలు, ఆరోగ్యం వివరాలు, ఇలా అనేక అంశాలు సేకరిస్తున్నాయి. వాటిని కంప్యూటరైజ్ చేస్తారు. తర్వాత ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేస్తారు. పైలట్ ప్రాజెక్టు

...మిగతాది 2 లో




## వన్య ప్రాణుల రక్షణ మనిషి బాధ్యత

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## తెలంగాణకు న్యాయం కావాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి అమిత్ షా దృష్టికి..**

తెలంగాణలో భారీ వర్షాలు, వరదల కారణంగా 37 మంది ప్రాణాలు, లక్షకు పైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతి చెందాయి. 4.15 లక్షల ఎకరాల్లో పంటతో పాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయి. ప్రాథమిక అంచనాల మేరకు రూ. 5,438 కోట్లు మేరకు వరద నష్టం వాటిల్లినట్టు సెప్టెంబరు రెండో తేదీన లేఖ రాశాం. ఆ తర్వాత సెప్టెంబర్ 11 నుంచి 13 తేదీల్లో కేంద్ర బృందం పర్యటించి 30వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. భారీ వర్షాలు, వరదల వల్ల మొత్తంగా రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లింది. వామపక్ష తీవ్రవాద (LWE) ప్రభావిత జిల్లాల నుంచి తొలగించిన ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలను తిరిగి ఆ జాబితాలో చేర్చాలి. తెలంగాణ పోలీస్ శాఖ కొత్తగా నియమితులైన పోలీసు సిబ్బందికి గ్రేహౌండ్స్ ద్వారా తీవ్రవాద వ్యతిరేక వ్యూహాల్లో (AET) శిక్షణ ఇప్పిస్తున్నాం. అందుకోసం అవసరమైన అదనపు బడ్జెట్ రూ.25.59 కోట్లు విడుదల చేయాలి. పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర పునర్విభజన సమస్యల పరిష్కారానికి సహకరించాలి. షెడ్యూల్ 9 లోని ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీ, షెడ్యూల్ 10 లోని సంస్థల వివాదం సామరస్య పూర్వక పరిష్కారానికి కృషి చేయాలి. పునర్విభజన చట్టంలో ఎక్కడా పేర్కొనని ఆస్తులు, సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకుంటున్నందున, వాటిలో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర పునర్విభజన సమయంలో తెలంగాణకు కేవలం 76 మంది ఐపీఎస్ అధికారులను మాత్రమే కేటాయించారు. తెలంగాణకు అదనంగా 29 అదనపు ఐపీఎస్ పోస్టులు కేటాయించాలి.

## వంద కోట్లు కట్టాల్సిందే

అసంతృప్తి వ్యక్తం చేశారు. కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెక్కి తీసుకున్నా ఎందుకు ఇష్యూ చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ క్రమంలో పై ఓ కేసు కూడా నమోదయింది. తుమ్మిడి కంటను కబ్జా చేసి కట్టిన కన్వెన్షన్ వల్ల పెద్ద మొత్తంలో సంపాదించారని క్రిమినల్ కేసులు పెట్టి ఆ మొత్తం రికవరీ చేయాలని కేసు పెట్టారు. న్యాయసలహా తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. నాగార్జునపై కేసు నమోదు కావడంతో ఆయన వెనక్కి తగ్గుతారమో అని అని ఎక్కువ మంది అనకుంటున్నారు. అయితే కొండా సురేఖ సమంతకు క్షమాపణలు చెప్పారని కూడా... తమకు చెప్పలేది కొన్ని మీడియా చానళ్లకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో నాగార్జున వ్యాఖ్యానించారు. కొండా సురేఖ కూడా సమంతకు తన విచారాన్ని వ్యక్తం చేశారు కానీ.. నాగార్జున కుటుంబం విషయంలో వెనక్కి తగ్గలేదు. ప్రస్తుతానికి రెండు వైపుల నుంచి ఈ అంశంపై ఎవరూ మాట్లాడటం లేదు కానీ.. నాగార్జున మాత్రం న్యాయపరమైన చర్యల విషయంలో ముందుకే వెళ్లాలని నిర్ణయించుకున్నారు.

## టీడీపీ గూటికి తీగల, మల్లారెడ్డి..?

చంద్రబాబును ఆహ్వానించేందుకే తాను సమావేశమైనట్టు మల్లారెడ్డి ప్రకటించారు. అంతకు మించి ప్రాధాన్యత లేదని అన్నారు. తాను మాత్రం టీడీపీలో చేరుతానని ప్రకటించారు మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి. త్వరలోనే మంచి రోజు చూసుకొని చేరుతున్నట్టు ప్రకటించారు. తెలంగాణ బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కచ్చితంగా టీడీపీ పాలన రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషిచేస్తానన్నారు. అప్పుడు ఎన్టీఆర్ హయాంలో ప్రజలకు పాలన ఫలాలు లభించాయని తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కారణంగా హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందన్నారు. అందుకు తానే సాక్ష్యమని అన్నారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన ప్రణాళిలు సిద్ధంగా ఉన్నాయన్నారు తీగల కృష్ణారెడ్డి. దీనిపై చర్చించేందుకే చంద్రబాబు సమావేశమైనట్టు చెప్పుకొచ్చారు. అయితే వేరే పనుల్లో బిజీగా ఉన్న చంద్రబాబు వీటి గురించి తర్వాత మాట్లాడదామంటూ చెప్పారన్నారు. ఇన్ని రోజులు గుర్తింపు కలిగిన పెద్ద లీడర్ ఎవరూ లేకుండా ఉన్న టీడీపీకి తీగల పెద్దదిక్కు కానున్నారనే చర్చ నడుస్తోంది. కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా తర్వాత రాష్ట్ర అధ్యక్ష పదవిని కూడా ఇంత వరకు ఫిల్ చేయలేకపోయింది అధినాయకత్వం. వరుస ఎన్నికల కారణంగా దీనిపై నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నా... అందుకు తగ్గ లీడర్ లేరనే వాదన కూడా ఉంది. ఇప్పుడు టీడీపీలో చేరేందుకు కీలకమైన నేతలు అంగీకరం తెలుపుతున్న వేళ పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు సాగాలి తెలంగాణ నేతలు సూచిస్తున్నారు. పార్టీకి ఎవరు ఎంత వరకు అవసరమో గుర్తించి సరైన నిర్ణయం తీసుకోవాలని అంటున్నారు. మరోసారి వలస నేతలను నమ్ముకుంటే ప్రమాదం తప్పదని హెచ్చరిస్తున్నారు. కృష్ణా రెడ్డి రాజకీయ జీవితం టీడీపీ నుంచే ప్రారంభమైంది. హైదరాబాద్ మేయర్‌గా పని చేసి అభివృద్ధిలో భాగమయ్యారు. 2002 నుంచి 2007 వరకు ఆ పదవిలో ఉన్నారు. అదే అనుభవంతో 2009 ఎన్నికల్లో మహేశ్వరం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014లో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2018లో కూడా అదే నియోజవర్గం నుంచి బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి ఓటమిపాలయ్యారు.

## మోడీతో మాల్దీవ్ అధ్యక్షుడు భేటీ

మాల్దీవులకు ముఖ్యమైన స్థానం ఉంది అని ప్రధాని మోదీ అన్నారు. రక్షణ, భద్రతా సహకారానికి సంబంధించిన వివిధ అంశాలను వివరంగా చర్చించామని మోదీ తెలిపారు. ఏకథా హార్బర్ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో స్థిరత్వం, శ్రేయస్సు కోసం రెండు దేశాలు కలిసి పని చేస్తాం. కొలంబోలో వ్యవస్థాపక సభ్యులుగా సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లో మాల్దీవులు చేరడానికి స్వాగతం పలుకుతున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ట్విట్టర్‌లో ఒక పోస్ట్‌లో ఈ సమావేశం గురించి సమాచారం ఇస్తూ, "భారత్ మాల్దీవుల ప్రత్యేక సంబంధాన్ని ముందుకు తీసుకువెళుతోంది. హైదరాబాద్ హౌస్‌కు వచ్చిన మాల్దీవుల అధ్యక్షుడు ముయిజును ప్రధాని నరేంద్ర మోడీ ఘనంగా స్వాగతించారు. భారత్ మాల్దీవుల ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృత చర్చ ఉంటుంది." అంటూ పేర్కొన్నారు.

## నిషేధిత గుట్కాల అమ్మకాలు

పరిస్థితులు ఉన్నాయి. ఇవేమీ పట్టించుకోని కొందరు వ్యాపారస్తులు పరకాల పట్టణంలో నిషేధిత గుట్కాలు అంబర్ ప్యాకెట్లు జంకు బంకు లేకుండా అమ్మడం జరుపడం పలువురుని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పరకాల పట్టణంలోని కొందరు షాపుల యజమానులు తోరణాలు కట్టి అమ్మడం ఇక్కడ సర్వసాధారణంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరకాల అంటేనే అక్రమ వ్యాపారాలకు అడ్డా అన్న నానుడి ప్రజల్లో వినిపిస్తుంది. అమ్మేవారు కొనేవారు ఎక్కువగా ఉండడంతో నిషేధిత గుట్కాల వ్యాపారం పరకాల పట్టణంలో మూడు పువ్వులు ఆరు కాయలు అన్న రీతిలో కొనసాగుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. పోలీసులు ఇతర విభాగాలకు చెందిన అధికారులు గుట్కాల నియంత్రణను పట్టించుకోకపోవడంపై ప్రజల్లో పలు రకాలై పుకార్లు వినిపిస్తున్నాయి. అప్పుడప్పుడు పోలీసులు కేసులు పెట్టినప్పటికీ వ్యాపారస్తులు ఇవేమీ పట్టించుకోనట్లు వ్యాపారాన్ని కొనసాగించడంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా పరకాలలో జోరుగా సాగుతున్న నిషేధిత గుట్కాల వ్యాపారం పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించి యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఓటును వినియోగించుకోనున్న..

వచ్చింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ వారిద్దరూ అంతరిక్షంలోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో వారు స్పేస్ నుంచే ఓటు హక్కు వినియోగించుకునేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం ఐఎస్ఎస్‌లో కమాండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆమె భూ ఉపరితలానికి సుమారు 400 కిలోమీటర్ల పైనుంచి తన ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోనున్నారు. అంతరిక్షంలో ఉన్న వ్యోమగాములు కూడా ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటు 1997లో అందుబాటులోకి వచ్చింది. ఈ విధానం ద్వారా ఇప్పటికే పలువురు ఐఎస్ఎస్ నుంచి ఓటుహక్కు వినియోగించుకున్నారు. అంతరిక్షం నుంచి ఓటు హక్కు వినియోగించుకున్న తొలి అమెరికన్‌గా డేవిడ్ వోల్ఫ్ రికార్డులకెక్కారు. ఇక 2020 ఎన్నికల్లో కేట్ రూబిన్స్ కూడా ఇలానే ఓటేశారు. ఇప్పుడు సునీత విలియమ్స్ అంతరిక్షం నుంచి ఓటు వేసి వారి సరసన చేరేందుకు సిద్ధమయ్యారు. విదేశాల్లో ఉన్న అమెరికన్లు ఎలాగైతే ఓటు హక్కు వినియోగించుకుంటారో అలానే సునీత కూడా ఓటేయనున్నారు. నవంబర్ 5న అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ బరిలోకి దిగారు. ఇద్దరి మధ్యా తీవ్రమైన పోటీ నెలకొంది.

# బఫర్ జోన్లు, ఎఫ్టీఎల్ నిర్ధారణకు సర్వే

**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. HMDA పరిధిలో చెరువుల విస్తీర్ణం గుర్తించేందుకు సర్వే చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. చెరువులు, జలాశయాల FTL, బఫర్ జోన్ల పరిధి, విస్తీర్ణం తేల్చాలని.. సర్వే పూర్తి చేసి మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. సర్వే పూర్తయిన తరువాత అధికారిక వెబ్ సైట్లో HMDA పరిధిలో ఉన్న చెరువులు, కుంటల విస్తీర్ణం, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల వివరాలను పొందుపరచనున్నారు.**



**✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 7:**

హైదరాబాద్ లో చెరువులు, హైడ్రా వ్యవస్థ, మూసీ ప్రాజెక్టు అంశాలపై తెలంగాణ సెక్రటేరియట్ లో సోమవారం భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ లో 920 చెరువులు, కుంటలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే సమయానికి 2014 వరకే 225 చెరువులు పూర్తిగా కబ్జా అయ్యాయి. మరో 196 చెరువుల భూములు పాక్షికంగా కబ్జాలకు గురయ్యాయి. 499 చెరువులలో ఎలాంటి కబ్జాలు, ఆక్రమణలు జరగలేదని అధికారులు తెలిపారు. గత పదేళ్లలో 2014 నుంచి 2023 వరకు మరో 20 చెరువులు, కుంటలు పూర్తిగా కబ్జా చేశారు. గతంలో పాక్షికంగా ఆక్రమణలకు గురైన మరో 24 చెరువులు పూర్తిగా కబ్జా అయ్యాయి. మరో 127 చెరువుల భూముల్ని వీలైనంత వరకు ఆక్రమించుకున్నారని శాటిలైట్ ఇమేజ్ లు చూపించి వివరించారు. ఇలా జరగడం హైదరాబాద్ కు, నగర ప్రజలకు ఏం చేస్తుందని ప్రశ్నించారు. దీని వల్ల నీటి లభ్యత తగ్గుతుంది, భారీ వర్షాలు, వరదలతో నగర ప్రజలకు సమస్యలు తప్పవని హెచ్చరించారు.

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ లోని కుంట్లూరులో 2014లో ఉన్న చెరువును పూర్తిగా కబ్జా చేయడాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో ఫొటోలు, వివరాలతో చూపించారు. ఇవన్నీ గమనిస్తే పూర్తి వివరాలతో హైడ్రా అధికారులు, జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి చెరువులు, జలాశయాల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో కూల్చివేతలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. 2014లో రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడలో ఉన్న చెరువు 2023కు వచ్చే సరికి జరిగిన ఆక్రమణను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చూపించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ భగాయత్ లో చెరువు, కుంట ను పదేళ్లలో ఎలా ఆక్రమించారో శాటిలైట్ ఇమేజ్ ను చూపించి వివరించారు. తెలంగాణ ఏర్పడి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఏ మేరకు కబ్జాలు, ఆక్రమణలు జరిగాయో శాటిలైట్ ఇమేజ్ లతో హైదరాబాద్ ప్రజలకు భట్టి విక్రమార్క వివరించారు. ప్రజల ఆస్తి ఏ విధంగా కబ్జా జరిగింది, ప్రస్తుతం ఉన్న చెరువులు, కుంటల భూముల వివరాలను కాంగ్రెస్ ప్రభుత్వం సేకరించింది.

చెరువులు రేవంత్ రెడ్డివి కావు, నావి కూడా కావు.. ప్రజల ఆస్తి ఇది. వీటిని ఏం చేయాలో ఇప్పుడు చెప్పాలని ప్రజలను భట్టి విక్రమార్క అడిగారు. ఇక నుంచైనా కబ్జాలు ఆగాలని, లేకపోతే భవిష్యత్తులో మరింతగా పెరిగి ఊహించిన నష్టం జరుగుతుందని హెచ్చరించారు. ఇటీవల రాష్ట్రం తరఫున ప్రపంచ దేశాల్లో కొన్నిచోట్ల నగరం మధ్యలో ఉన్న నదులు, జలాశయాలను ఎలా కాపాడుకుంటున్నారు. వాటి ద్వారా ప్రజల జీవన విధానం ఎలా మారిందో పరిశీలించినట్లు తెలిపారు.

**పార్క్, లేక్స్, సిటీ...**

హైడ్రాపై, మూసీ సుందరీకరణపై గత కొన్ని రోజులుగా హైదరాబాద్ ప్రజలు, రాష్ట్ర ప్రజలను కొందరు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. ప్రజలకు ఏ విధంగా మేలు చేయాలని అనేది తమ కాంగ్రెస్ ప్రభుత్వ అజెండా అని, తమకు వ్యక్తిగత, పార్టీ అజెండా లాంటివి లేవన్నారు. సెక్రటేరియట్ లో భట్టి విక్రమార్క హైడ్రా, మూసీ ప్రాజెక్టుపై మాట్లాడారు. హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్ అన్నారు. అద్భుతమైన గుట్టలు, రుపాలతో రాక్ గార్డెన్ లా కనిపించేదన్నారు. దీనిపై పరిశోధకారులు రీసెర్చ్ చేశారని తెలిపారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న పార్కులు, సరస్సులు ఎందరినో ఆకట్టుకున్నాయి. కానీ కాలక్రమేణా రాక్స్ కనిపించకుండా పోయాయి. పార్కులు సైతం కబ్జాలకు గురవుతున్నాయి. 'నగర వాసులకు మంచినీటి వనరుల కోసం దశాబ్దాల కిందట అందుకు అనువైన విధంగా చెరువులు, జలాశయాలు నిర్మించారు. కానీ క్రమక్రమంగా ఆ లేక్స్ కనుమరుగు కావడం వల్ల భారీ వర్షాల సమయంలో వచ్చే వరదలతో హైదరాబాద్ ప్రజలకు ముప్పు ఏర్పడే పరిస్థితి వచ్చింది. అందుకే ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న చెరువులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలనుకున్నాం. గత ప్రభుత్వాలు ఏదో ఓ కారణంతో మూసీని ప్రక్షాళన చేస్తామని చెప్పినా చేయలేకపోయాయి. భవిష్యత్తు తరాలకు హైదరాబాద్ నగరాన్ని మరింత అందంగా, అద్భుతంగా అందించాలన్న సంకల్పంతో చెరువులు, జలాశయాల సంరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నగరానికి మణిహారంగా మూసీని తీర్చిదిద్దాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా. ఇక్కడ ఎవరి అజెండాలు, పార్టీ అజెండాలు లేవు, కేవలం రాష్ట్ర అభివృద్ధి అజెండా తప్ప. కబ్జాలకు గురైన చెరువులు హైదరాబాద్ నగర ప్రజల ఆస్తి. పూర్వీకులు మనకు ఇచ్చిన ఆస్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉంది. ఆ దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని' భట్టి విక్రమార్క చెప్పారు.

హైదరాబాద్ ప్రజలకు కొన్ని విషయాలు తెలియాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ శాటిలైట్ ద్వారా హైదరాబాద్ లో చెరువులు ఎలా కబ్జాలకు గురయ్యాయి. 2014 నుంచి 2023 వరకు హైదరాబాద్ లోని చెరువులు, జలాశయాలు ఎన్ని ఉన్నాయి. వాటి భూములు ఎంతమేర తగ్గిపోయాయో ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూసీ సుందరీకరణ ఆవశ్యకతను డిప్యూటీ సీఎం భట్టి వివరించారు. మూసీ ప్రాజెక్టుకు 1.5 లక్షల కోట్లు ఖర్చు అని దుష్ప్రచారం చేస్తున్నారు. కొందరేమో ఈ ప్రాజెక్టు కోసం ఏ కంపెనీకి టెండర్లు ఇచ్చారని అడుగుతున్నారు. చర్యలు మొదలుపెట్టగానే ప్రజలలో భయాలు రేకెత్తిస్తున్నారని, ఇది మంచి పద్ధది కాదని హితవు పలికారు.

లండన్ లో థేమ్స్ నది, జపాన్ లోని ఒసాకాలో నది నగరం మధ్యలో ఉంటే స్వచ్ఛమైన నీరు ప్రవహిస్తోంది. జపాన్ లోని సుమిద రివర్ ఎలా ఉందో స్వయంగా తాను పరిశీలించినట్లు భట్టి తెలిపారు. హైదరాబాద్ ఒడ్డున ఉన్న మూసీ నది పరిస్థితి ఎలా ఉందో వీడియోను ప్రదర్శించారు. ఇక్కడ మన వద్ద కూడా చెరువులు, జలాశయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. ఈ పనులు ప్రభుత్వం చేయాలి కనుక కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టి కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

## ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

విజయవంతమైతే రాష్ట్రమంతా అమలు చేసుందుకు కసరత్తు చేస్తోంది. కాగా, డిజిటల్ కార్డుల జారీకి తెలంగాణ అధికారులు రాజస్థాన్, కర్ణాటక, హరియాణా, మహారాష్ట్రల్లో అధ్యయనం చేశారు. మెరుగైన అంశాలను పరిగణనలోకి తీసుని డిజిటల్ కార్డుల జారీకి చెందిన ప్రణాళిక సిద్ధం చేసింది. కార్డులో ఏయే అంశాలు ఉండాలి, తొలుత ఏ పథకాలు చేర్చాలనే అంశంపైనా ప్రభుత్వం ఓ అభిప్రాయానికి వచ్చిటన్లు తెలుస్తోంది ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు ప్రత్యేకంగా ఓ క్యూఆర్‌కోడ్ ఉంటుందని అధికారులు తెలిపారు. కుటుంబం మొత్తానికి ఆధార్ తరహాలో ఓ ప్రత్యేక సంఖ్య కేటాయిస్తారు. ఆ కుటుంబంలో ఒక్కో సభ్యుడికి విడి విడిగా ప్రత్యేక నంబర్ ఇస్తారు. కార్డుపై కుటుంబ యజమాని ఫొటో ఉంటుంది. కుటుంబ యజమానిగా ఉన మహిళనే గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రంలో రేషన్ కోసం ఒక కార్డు, ఆరోగ్యం కోసం ఒక కార్డు, పథకాల కోసం ఇంకో కార్డు వేర్వేరుగా ఉన్నాయి. ఇకపై అన్ని సేవలను ఒకే కార్డు కిందకు తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో కార్డు ద్వారా తొలుత రేషన్, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారులను అనుసంధానం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ఇప్పటికే 89 లక్షలకుపైగా రేషన్ కార్డులు ఉన్నాయి. రేషన్ కార్డు వివరాలను కొత్తగా జారీ చేసే ఫ్యామిలి కార్డులో చేర్చనున్నారు. ఇక మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ వివరాలు కూడా కార్డులో చేర్చే అవకాశం ఉంది. తర్వాత క్రమంగా అన్ని పథకాల లబ్ధిరుల వివరాలు డిజిటల్ కార్డులో చేర్చే అవకాశం ఉంది. రాజీవ్ ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పింఛన్ల పథకాలు, లబ్ధిదారులను డిజిటల్ కార్డులో చేర్చే అవకాశం ఉంది. భవిష్యత్‌లో ఏదైనా పథకం తీసుకువస్తే దానికి ఆధార్ సమర్పించడం వంటి ప్రయాసలు ఉండవని అధికారులు పేర్కొంటున్నారు. డిజిటల్ కార్డులో కుటుంబ సభ్యుడు, సభ్యురాలి యూనిక్ సంఖ్యను నమోదు చేస్తే సరిపోతుంది.

## వన్య ప్రాణుల రక్షణ మనిషి బాధ్యత

- వన్య ప్రాణుల రక్షణ మనిషి బాధ్యత
- వసుధైక కుటుంబంలో సమస్త జీవ కోటి ఉంది
- పురాణాలు, వేదాలు, ఇతిహాసాలు చెబుతున్నది ఇదే
- మనపై ఆధారపడిన జీవుల్ని రక్షిస్తేనే మానవ మనుగడ
- పర్యావరణ పరిరక్షణ, వన్య ప్రాణుల సంరక్షణపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి
- మంగళగిరిలో అరణ్య భవన్ లో నిర్వహించిన వన్య ప్రాణి వారోత్సవ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



'వసుధైక కుటుంబంలో సమస్త జీవ కోటికి చోటు ఉంది. వాటిలో మనిషి ఒకడు. మనకున్న సాంకేతికత, విజ్ఞానంతో ఇతర జీవ రాశుల కంటే మనం ఉన్నత దశలో ఉన్నాం. మనపై ఆధారపడిన, మనతోపాటు జీవనం సాగించే ఇతర జీవ రాశులన్నింటినీ రక్షించుకుంటేనే మనిషి సాగిస్తున్న ఈ దశ స్వచ్ఛంగా సాగిపోతుంది. ఈ మాటలనే వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు చెబుతున్నాయి' అని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. వన్య ప్రాణులు, సముద్ర జీవులు, ఇతర జీవరాశి పూర్తి మనుగడలో ఉంటేనే మనిషికి స్వచ్ఛమైన గాలి, నీరు అందుతుంది. ఇతర జీవుల మనుగడ మీద మన ఉనికి ఆధారపడి ఉందనే విషయం నిత్యం గుర్తుంచుకోవాలని సూచించారు. పర్యావరణ, వన్య ప్రాణుల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని అన్నారు. మంగళగిరిలోని అరణ్య భవన్ లో నిర్వహించిన 70వ వన్య ప్రాణి వారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. అటవీ శాఖ ఉన్నతాధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "వన్య ప్రాణుల రక్షణ అనేది మన జీవన విధానంలో భాగం కావాలి. నల్లమల చెంచులు తమ జీవన విధానంలో వణ్యప్రాణులను దేవుళ్లుగా భావిస్తారు. పెద్దపులిని పెద్దమ్మ దేవుడుగా, ఎలుగు బంటిని లింగమయ్యగా, అడవిపందిని బంగారు మైసమ్మగా, రేసుకుక్కను బవరమ్మగా కొలుస్తారు.

మన వేదాలు, పురాణాల్లో సైతం మత్స్యావతారం, కూర్మావతారం, వరాహ అవతారానికి విశిష్టత ఉంది. మనతో పాటు వన్య ప్రాణుల రక్షణ, వాటికి ఇవ్వాల్సిన విలువ గురించి పురాణగాథలు చెప్పే గొప్ప విషయాలు ఇవే.

సముద్ర జీవుల్ని రక్షించడానికి ప్రత్యేకంగా ఓ సంస్థ పని చేయడం నాకు ఆనందం కలిగించింది. సముద్ర తాబేళ్ల రక్షణ కోసం వారు పని చేస్తున్న తీరు ప్రశంసనీయం. వీరిలో మత్స్యకారులు ఉన్నారు. ఒకప్పుడు వలలో తాబేళ్లుపడితే, వాటిని ఒడ్డుకు తీసుకొచ్చేవారు. అలాంటి వారు ఇప్పుడు తాబేళ్లు వలలో చిక్కితే, వల కోసి మరీ వాటిని మళ్లీ సముద్రంలోకి వదిలేస్తున్నారు. వేటాడే మత్స్యకారులే ఇప్పుడు రక్షకులయ్యారు. కొన్ని అవసరాలరీత్యా మనిషి సముద్ర జీవులను వేటాడుతున్నాడు. విశిష్టమైన జాతులను మెడిసిన్ కోసమో, ఇతర అవసరాల కోసమంటూ సేకరిస్తున్నాం. అయితే సేకరించే మనిషే వాటి జాతిని పెంచేందుకు కూడా ఆలోచన చేయాలి. లేకుంటే భవిష్యత్తు తరాలకు ఈ విశిష్టమైన, అరుదైన సంపదను ఇవ్వలేని పరిస్థితులు ఏర్పడతాయ అన్నారు.

# ఇచ్చిన మాట.. నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి

- 52 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి & కార్పొరేటర్ బన్నాల


**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో 52 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిలికా నగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. చిల్కానగర్ డివిజన్లోని 1) బీరప్ప గడ్డ కమ్యూనిటీ హాల్ వద్ద నూతన సిసి రోడ్డు. 2) కుమ్మరి కుంటలో నూతన సిసి రోడ్డు. 3) చిల్కానగర్ గుట్టపైన బ్రహ్మంగారి ఆలయం పక్కన ఓపెన్ జిమ్. 4) నార్త్ కళ్యాణపురి పార్కులో ఓపెన్ జిమ్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్ లో దశలవారీగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, చేయాల్సిన పనులు ఇంకా ఎన్నో ఉన్నాయని దశలవారీగా ఒక్కొక్కటిగా అన్ని పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చిల్కానగర్ గుట్ట పైన కూడా ఓపెన్ జిమ్ము ఏర్పాటు చేస్తామని, మాట ఇచ్చిన ప్రకారంగా నెలరోజుల్లోపె గుట్ట పైన ఓపెన్ జిమ్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని, నెల రోజుల్లో ఓపెన్ జిమ్ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామని, అదేవిధంగా చిల్కానగర్ డివిజన్ కి పెద్ద ఎత్తున నిధులు కేటాయించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు కేటాయింపజేసే విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి చిల్కానగర్ డివిజన్ ప్రజల తరపునుంచి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, బిరప్ప గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చిల్కానగర్ గుట్ట పైన నివసించే మహిళ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









## గాయత్రీ మహాక్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- వనదుర్గా మాత రూపంలో భక్తులకు దర్శనమిచిన అమ్మవారు

**జయభేరి, అక్టోబర్ 7:**

తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గాయత్రీ మహా క్షేత్రంలో శ్రీ దేవీ శరన్నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. అమ్మవారు విభిన్న రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. కాగా ఆలయ వ్యవస్థాపకులు ఎస్వీ ఎల్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరుగుతుండగా అమ్మవారిని వనదుర్గ దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. కాగా అమ్మవారి దర్శనం కోసం స్థానిక ప్రజలు, నగరం నుంచి పలు ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా అమ్మవారి దర్శనం విచేసిన భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు తగు చర్యలు తీసుకున్నారు.



## అధికారులకు విన్నపం

- కీసరలో ఓ పొదుపు కార్యాలయంలో మైనర్ లచే వెట్టి చాకిరి పనులు



**జయభేరి, అక్టోబర్ 7:**

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఓ వైపు ప్రభుత్వాలు చట్టాలు అమలు చేస్తున్నా. కొన్ని చోట్ల మాత్రం ఈ చట్టాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. మేడ్చల్ జిల్లా కీసర మండల కేంద్రం లోని స్నేహ మహిళా సహకార పొదుపు మరియు పరపతి సోసైటీ కార్యాలయంలో మైనర్ బాలికతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు. కార్యాలయం మొత్తం శుభ్రం చేయించడం మరియు ఇతర పనులు చేయిస్తూ వారిపై పని భారం మోపుతున్నారు. విద్య నభ్యసించే వయసులో ఇలా వెట్టి చాకిరి పనులు చేయిస్తూ వారి బంగారు భవిష్యత్ అంధకారంలో నెడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలిక విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపెడతామన్న ప్రభుత్వాలు ఇలా పనులు చేస్తూ జీవితాలను దుర్భరం చేసుకుంటున్న వారిపై ఓ కన్ను వేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అమెరికాలో బతుకమ్మ సంబురం

- బ్లూమింగ్టన్ లో ఘనంగా తెలంగాణ బతుకమ్మ ఉత్సవాలు
- తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించిన బతుకమ్మ ఉత్సవం
- బతుకమ్మ ఆటపాటలతో మార్మోగిన బ్లూమింగ్టన్ పరిసర ప్రాంతాలు

**జయభేరి, చికాగో :**



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలవైన బతుకమ్మ ఉత్సవాలు విశ్వవ్యాప్తమయ్యాయి. ఇప్పటికే అమెరికాలోని పలు రాష్ట్రాలు బతుకమ్మ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేశాయి. ఈ నేపథ్యంలో బతుకమ్మ ఉత్సవాలు అమెరికా లోని పలు రాష్ట్రాల్లో ఘనంగా జరుగుతున్నాయి. పూలను పూజించే పండుగ బతుకమ్మ ఉత్సవాలను అమెరికాలోని తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకచోట చేర్చి తెలంగాణ ఆట పాటలతో తెలుగు ప్రజలు ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా అమెరికాలోని బ్లూమింగ్టన్ రాష్ట్రంలో జరిగిన బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించాయి. తెలంగాణ ప్రాంతానికే చెందిన బతుకమ్మ ఉత్సవాలు విశ్వవ్యాప్తం కావడం పట్ల తెలుగు ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఖండాంతరాలను దాటడం మన సంస్కృతిని తెలియజేస్తుందని వారు పేర్కొంటున్నారు. ఆదివారం బ్లూమింగ్టన్ లో జరిగిన తెలంగాణ బతుకమ్మ సంబరాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పాటలతో బ్లూమింగ్టన్ పరిసర ప్రాంతాలు మార్మోగాయి.

## గుండె మార్పిడితో రోగికి పునర్జన్మ

- డైలేటెడ్ కార్డియోమియోపతి వల్ల ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న 39 ఏళ్ల మహిళా రోగికి బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రిలో విజయవంతంగా గుండె మార్పిడి శస్త్ర చికిత్సతో రోగికి పునర్జన్మ

**జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 7:**



ఎడమ జఠరిక పనిచేయకపోవడంతో తలెత్తిన గుండె వైఫల్యం, పునరావృతం అవుతున్న అరిథ్మియాతో డైలేటెడ్ కార్డియోమియోపతి వల్ల ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న 39 ఏళ్ల మహిళా రోగికి బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రి వైద్య బృందం విజయవంతంగా గుండె మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించి రోగిప్రాణాలను కాపాడింది. అధునాతన కార్డియాక్ కేర్లో నైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన ఈ సంక్లిష్ట ప్రక్రియ ఆసుపత్రి విజయాన్ని సూచిస్తుంది. కేర్ ఆస్పత్రి మెడికల్ సుపేరెండెంట్ డాక్టర్ అజిత్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.

తీవ్రమైన హృద్రోగ సమస్యతో బాధపడుతున్న రోగికి గతంలోనే ఆటోమేటిక్ ఇంప్లాంటబుల్ కార్డియోవర్టర్ డిఫిబ్రిలేటర్ (ఏఐసిడి) అమర్చబడింది. అయితే గుండె వైఫల్యం, వెంట్రిక్యులర్ టాకికార్డియో తదితర అనారోగ్య సమస్యలతో రోగి పలుమార్లు ఐసీయూలో వైద్య చికిత్స పొందుతూ వచ్చారు. ఆక్సిజన్ మద్దతు, మిల్రినోన్ థెరపీ సహా సమగ్రమైన వైద్య నిర్వహణ ఉన్నప్పటికీ రోగిలో అనారోగ్య లక్షణాలు కొనసాగాయి. దీంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అతినిద్ర తదితర లక్షణాలతో రోగి ఆరోగ్యం క్షీణతకు దారితీసింది. ఈ క్రమంలో రోగి కేర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ నగేష్ మరియు వారి బృందాన్ని సంప్రదించారు. దీంతో ఆమె ఆరోగ్యం పై పూర్తిస్థాయి పరిశీలన చేసిన వైద్యులు.. ఆమె జీవన మనుగడను మెరుగుపరిచేందుకు గుండె మార్పిడి మాత్రమే ఉత్తమమైనదిగా నిర్ధారించారు. దీంతో రోగి జీవన్ దాన్ లో నమోదు చేయబడ్డారు. ఐదు నెలల నిరీక్షణ అనంతరం అవసరమైన గుండె అందుబాటులోకి వచ్చింది. దాత గుండె ఆసుపత్రికి చేరుకున్న అనంతరం వైద్యులు గుండె మార్పిడికి ఉపక్రమించారు. కేర్ ఆస్పత్రి సీనియర్ కార్డియోథొరాసిక్ సర్జన్ డా. నగేష్ నేతృత్వంలో కార్డియోథొరాసిక్ వైద్య నిపుణులు, అనస్థీషియా వైద్య నిపుణుల బృందం కలిసి రోగికి గుండె మార్పిడి ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. నగేష్ మాట్లాడుతూ, రోగి యొక్క గుండె వైఫల్యం, పునరావృత అరిథ్మియా వల్ల ఈ కేసు వైద్యులకు సవాల్ గా మారిందన్నారు. గుండె మార్పిడి రోగికి కొత్త జీవితాన్ని అందించిందన్నారు. ఈ ప్రక్రియలో పాల్గొన్న వైద్య బృందం సమన్వయం, నైపుణ్యాన్ని ప్రశంసించారు. రోగి త్వరితంగా కోలుకున్నారని, భవిష్యత్తులో ఆమె జీవన ప్రమాణం మరింత మెరుగుపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రోగికి శస్త్ర చికిత్స అనంతరం తలెత్తే అన్ని రకాలైన అనారోగ్య సమస్యలను క్షుణ్ణంగా తనిఖీ చేశామని చెప్పారు. ఆమెకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తలేదని, గుండె మార్పిడి ప్రక్రియ పూర్తిగా విజయవంతమైందని వెల్లడించారు. రోగి త్వరితగతిన కోలుకోవడంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది సహకారం పూర్తిస్థాయిలో అందిందన్నారు.

కేర్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. అజిత్ సింగ్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులకు అధునాతన ఆరోగ్య సంరక్షణ విధానాలను అందించడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. వైద్య బృందం నైపుణ్యం, అంకితభావానికి ఇది నిదర్శనం అన్నారు. రోగి ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తుంటామని వెల్లడించారు. కాగా గుండె మార్పిడి అనంతరం రెండు వారాల తర్వాత పూర్తిస్థాయి ఆరోగ్యవంతమైన స్థితిలో రోగి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు.



## చెక్కులు మీరు ఇస్తారా.. లేదా మాకిస్తారా...

- గజ్వేల్ బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి విజ్ఞప్తి
- లేదంటే 9 తేదిన ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తాం

**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 07 :**

గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించి అక్రమంగా చొరబడి దాడి చేయడం బాధాకరమని ,తమ ఉనికిని కాపాడుకోవడం కోసం గజ్వేల్ లో రెండు వర్గాలుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక వర్గం నాయకులు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం , ఒక వర్గం నాయకులు ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి చేయడం జరిగిందని మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన క్యాంప్ కార్యాలయం ముట్టడిని తీవ్రంగా ఖండిస్తున్నామని , గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నామినేటెడ్ పోస్టుల కోసం తమ ఉనికిని అధిష్ఠానం దగ్గర చాటుకునేందుకు రెండు వర్గాలు చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. మీ ప్రభుత్వం అధికారంలో ఉంది కావున షాదిముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను మీరే పంపిణీ చేయనియకుండ మా పై నిందలు వేయడం ఏంటని ప్రశ్నించారు.ఇప్పటికైనా చెక్కులని లబ్ధిదారులకు పంపిణీ చేయాలని లేనిపక్షంలో 9 తేదీన బిఅర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం ను ముట్టడి చేస్తామని ప్రతాప్ రెడ్డి తెలిపారు.

## గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో.. కాంగ్రెస్ నాయకుల సందడి..!

- దసరా లోగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయాలని డిమాండ్
- లేదంటే లబ్ధిదారులతో కేసీఆర్ ఉండే నివాసానికే వస్తాం
- గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి



**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 07 :**

కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను దసరాలోగా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయని మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముట్టడి చేసి గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు. గెలిచి పది నెలలు అవుతున్న గజ్వేల్ ప్రజలకు అందుబాటులో లేడని గజ్వేల్ నియోజకవర్గం లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ లో గెలిచింది భరాస పార్టీ నాయకులు కదా అని హేద్దేవా చేశారు. గజ్వేల్ నియోజకవర్గం లో చెక్కులు మంజూరు కావాలంటే ఎమ్మెల్యే కు తగిన రైట్స్ ఉంటాయని వారు తెలిపారు. అలాగె గజ్వేల్ ఇంచార్జ్ కి కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. కెసిఆర్ తో మాట్లాడే ధైర్యం ఉంటే తక్షణమే కల్యాణ లక్ష్మి చెక్కులను పంచి అలాగే గజ్వేల్ లో మిగిలిపోయిన అభివృద్ధి పనులను , స్థానిక సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ ఎంపీపీ మోహన్, వెంకట నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి సుఖేందర్ రెడ్డి, నక్క రాములు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## దొంగతనాలు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్




**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 07 :**

దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు ములుగు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే గత కొద్ది రోజుల క్రితం ములుగు మండలం వాగునుతి మరియు ఆర్అండ్ఆర్ కాలనీ బైలంపూర్ గ్రామంలో దొంగతనాలు జరిగాయి. కాదా సోమవారం ఉదయం 6 గం సమయంలో వంటిమామిడి చౌడస్తా వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా అనుమానస్పదంగా ఒక వ్యక్తి కనిపించాడు. అట్టి వ్యక్తిని ములుగు ఎస్సై విచారించి అతని వివరాలు తెలుసుకోగా పద్దుల కనకయ్య (31) తండ్రి కిష్టయ్య, ఆర్ అండ్ ఆర్ కాలనీలోని మామిడ్యాల గ్రామానికి చెందిన వ్యక్తిగా తెల్పడన్నారు. వాగునుతి మరియు బైలంపుర్ గ్రామాలలో దొంగతనాలు చేశానని అతని వద్ద రూ లక్ష 17 వేల రూపాయలు, రెండు తులాల బంగారం మరియు 20 తులాల వెండిని గౌరారం సిఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాధినం చేసుకున్నామని తెలిపారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 07 :**

పిఎం కిసాన్ నిధులు పేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి ప్రధానమంత్రి కంకణం కట్టుకున్నారని బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్ తెలిపారు. రైతన్నలకు వ్యవసాయ పెట్టుబడి సాయం పీఎం కిసాన్ నిధులను విడుదల చేసిన నరేంద్ర మోడీకి గజ్వేల్ బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు తరుణ్ రెడ్డి, బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్, లు కలిసి బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని స్థానిక గజ్వేల్ బస్టాండ్, మార్కెట్లో నిర్వహించారు. దేశంలో కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం నవరాత్రి కానుకగా అందించిందని వారు తెలిపారు రైతన్నలకు వ్యవసాయ పెట్టుబడి సాయం అందించే పీఎం కిసాన్ సమ్మాన్ 18వ విడత నిధులు విడుదల చేసిందన్నారు. రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు కానీ ఆరు హామీలతో గద్దెనెక్కి కూర్చుందని వారు హేదేవా చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం భాజపా నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శాకాంబరి అలంకారంతో భక్తులకు దర్శనం

**జయభేరి, దేవరకొండ :**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా 5వ రోజు సోమవారం శ్రీ వాసవి మాత పార్వతి దేవి అలంకారం తోను రాజేశ్వరి మాత శాకాంబరి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చినారు. ఉదయం సుప్రభాతం సహస్ర కుంకుమార్చన మధ్యాహ్నం ఆమనగల్ పీఠాధిపతులు శివానంద స్వామి ఆధ్వర్యంలో ప్రవచనాలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జీవిత చరిత్ర అందరూ తెలుసుకోవడానికి క్విజ్ కాంపిటేషన్ ను ఆలే కమిటీ వారు నిర్వహించారు క్విజ్ లో గెలిచిన వారికి సముద్రాల కృష్ణయ్య విజయలక్ష్మి దామెర భరతయ్య విజయ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు అనంతరం తీర్థప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చేదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు వాసవి కళ్యాణ మండపం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అలంపల్లి నరసింహ జిల్లా మాజీ ఆర్యవైశ్య అధ్యక్షులు పానుగంటి మల్లయ్య దొడ్డి వెంకటేశ్వర్లు దొడ్డి అశోక్ వాసవి కళ్యాణమండపం కార్యదర్శి గుద్దేటి జంగయ్య కర్నాటి పురుషోత్తం ఆర్యవైశ్య సంఘం సభ్యులు సముద్రాల సహదేవ్, ఉప్పల శ్రీనివాసులు, గట్టు మోహనయ్య కుంచకూరి అశోక్, గార్లపాటి దామోదర్, కుంచకూరి వెంకటేశ్వర్లు, ఆలంపల్లి సూరయ్య పంగునూరు శ్రీనివాసులు షీలా ధర్మయ్య, వాసవి మహిళా సభ్యులు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తునుకునూరు విజయ తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ బస్ స్టేషన్ లో మహిళా సిబ్బంది బతుకమ్మ



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బస్ స్టేషన్ లో మహిళా సిబ్బంది బతుకమ్మ వేడుకల్ని ఘనంగా నిర్వహించినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్బంగా డీఎం మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు తెలియజేయాలని అన్నారు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకునే గొప్ప పండుగ అని బతుకమ్మ విశిష్టతను వివరించారు మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ ఆడి అలరించారు ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులు, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న నిర్మల్



**జయభేరి, అదిలాబాద్, అక్టోబరు 7:**


నిర్మల్ జిల్లా మున్సిపాలటీ మురికి కంపుతో ముక్కులు పగిలేలా ఉందని స్థానికలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ జిల్లా కేంద్రంలోని ఏ గల్లి చూసిన చెత్తతోనే దర్శనమిస్తోంది. బయటకు అడుగు పెట్టాలంటే ముక్కులు మూసుకునేలా చెత్త వాసన కంప కొడుతోంది. కారణం ఏంటంటే అక్కడి మున్సిపల్ అదికారులు ఆరు రోజులుగా సమ్మెకు దిగడమే. మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆర్థికంగా కుంగిపోయామని ఆవేదన వ్యక్తం చేస్తూ మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెకు దిగడంతో మున్సిపాలిటీ పరిదిలోని కాలనీల్లో చెత్త సేకరణ జరగక.. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి కాలనీలన్నీ కంపుకొడుతొన్నాయి.దసరా పండుగ కావడంతో షాపింగ్ కోసం మార్కెట్ కొస్తున్న జిల్లా వాసులకు చెత్తకుప్పలే స్వాగతం పలుకుతున్నాయి.బతుకమ్మ పండుగ జరుపుకుందామంటే కాలనీల్లో పేరుకుపోయిన చెత్తే కళ్ల ముందు దర్శనమిస్తుండటంతో పట్టణ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆరు రోజులుగా మున్సిపల్ కార్మికులు నిరసనలు , ధర్నా లు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్ర మనోవేదనతో కొనసాగుతున్నారు మున్సిపల్ కార్మికులు.సమ్మెలో భాగంగా 7వ రోజు నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట గాంధీ పార్కులో మున్సిపల్ కార్మికులు శాంతియుత నిరసన చేపట్టారు .గత మూడు నెలలుగా తమకు వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించకపోవడంతో తమ కుటుంబ పోషణ భారంగా మారిందని.. ప్రభుత్వం స్పందించి తమకు వెంటనే వేతనాలు చెల్లించాలని, లేనట్లయితే సమ్మెను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఇది ఇలాగే కొనసాగితే నిర్మల్ పట్టణం దసరా పండుగను చెత్తకుప్పల మద్యే జరుపుకోవాల్సి వస్తుందేమోనని స్థానిక జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పండుగను దృష్టిలో పెట్టుకుని చెత్తను తొలగించే ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు తీర్చాలని నిర్మల్ పట్టణ వాసులు కోరుతున్నారు.

# మాతాన్నపూర్ణేశ్వరిగా అమ్మవారు..!

- శ్రీ మాత అన్నపూర్ణేశ్వరిగా శ్రీ విద్యాధరి దివ్య రూప దర్శనం
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రత్యేక పూజలు

**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 07 :**

భిక్షాందేహి, కృపావలంబనకరి, మాతాన్నపూర్ణేశ్వరి అని ప్రార్థిస్తూ ఆదిపరాశక్తి శ్రీ విద్యాధరి అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి అర్చిస్తే అంతా మంచే జరుగుతుందని వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. శ్రీ విద్యాధరి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ విద్యాధరి అమ్మవారు శ్రీ మాతాన్నపూర్ణేశ్వరిగా భక్తులకు దివ్య దర్శనం కల్పించారు. కాగా మొదటగా అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, గణపతి పూజ, కలశ స్థాపన, చతు షష్టుపచార పూజలు, మూలమంత్ర హవనం, చండీ హోమం తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ, సిద్ధాంతి చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ అత్యంత శక్తివంతమైన ఈ పర్వదినాలలో శక్తి సంపన్నురాలైన ఆదిపరాశక్తి, జగన్మాత, శ్రీ విద్యాసరస్వతి అమ్మవారిని దర్శించుకుంటే సంపూర్ణ అనుగ్రహం సిద్ధిస్తుందని తెలిపారు. ప్రపంచ జీవకోటికి ప్రాణాధారమైన అన్నపూర్ణ దేవిని ప్రార్థిస్తూ మనోనేత్రంతో అర్చిస్తే తప్పకుండా కృపాకటాక్షాలతో అనుగ్రహిస్తుందని చెప్పారు. శ్రీ దుర్గ, శ్రీ లక్ష్మి, శ్రీ సరస్వతి వేర్వేరు అస్తిత్వాలు కాదని, ఏక వచన దైవత్వం యొక్క విబిన్న కోణాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నపూర్ణాదేవి అనుగ్రహం ఉంటేనే కటాక్షిస్తుందని అన్నారు. అలాగే అడ్డంకులు అధిగమించడానికి శ్రీ దుర్గా మాతను కొలవాలని , శాంతి, శ్రేయస్సు కోసం శ్రీ లక్ష్మీదేవిని ప్రార్థించాలని, జ్ఞాన సముపార్జనకు శ్రీ సరస్వతి దేవిని ప్రసన్నం చేసుకోవాలని పేర్కొన్నారు.





**శ్రీ విద్యాధరికి మాజీ మంత్రి హరీష్ రావు ప్రత్యేక పూజలు**


మాజీ మంత్రి హరీష్ రావు క్షేత్రంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధాంతి చంద్రశేఖర శర్మ నేతృత్వంలో వేద పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి బాలు యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సంతోష వెంకటేష్, నాయకులు రమేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, కనకరాజు గౌడ్, భాస్కర్ గౌడ్, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**జయభేరి, దేవరకొండ :**



వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతులకు మేలు చేసేవిగా ఉండాలని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రైతులకు ,ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండేదే వ్యవసాయ మార్కెట్ కమిటీ అని చెప్పారు.సోమవారం అయన నల్గొండ జిల్లా, దేవరకొండ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.నూతనంగా ఎంపికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు మేలు చేయడమే ధ్యేయంగా పెట్టుకోవాలని అన్నారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, దేవరకొండ ప్రాంతం తో పాటు, నల్గొండ జిల్లాకు సాగునీరు అందించడమే కాకుండా, అన్ని గ్రామాలకు డబుల్ రోడ్డు వేయాలన్నదే తమ ధ్యేయమని తెలిపారు .దేవరకొండ, మునుగోడు, నకిరేకల్,నాగార్జున సాగర్ నియోజకవర్గాలతో పాటు, జిల్లాలోని అన్ని నియోజక వర్గాలను సస్యశ్యామలం చేసేందుకు 2005 నుండి ఎస్ఎల్బీసీ సొరంగం ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని, 40 కిలో మీటర్ల సొరంగం పనులు పూర్తికాగా, ఇంకా 9.5 కిలోమీటర్ల మిగిలిందని, గత ప్రభుత్వం ఎస్ఎల్బీసీ పనులను పెండింగ్లో ఉంచగా తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి పట్టుబట్టి నిధులు కేటాయించి అమెరికా నుండి మిషన్ రిపేరీకి మార్గం సుగమం చేయడమే కాకుండా, నవంబర్ ,డిసెంబర్లో రెండు మిషన్ల ద్వారా పనులు ప్రారంభించి 30 నెలల్లో పూర్తి చేసి సాగునీరు అందిస్తామని అన్నారు. తమ ప్రభుత్వం 18వేల మంది రైతులకు రెండు లక్షల రుణాలను మాఫీ చేసిందని, రెండు లక్షల పైన రుణాలు ఉన్న వారికి కూడా రుణ మాఫీ చేస్తామని ఆయన చెప్పారు. వారంలో అన్ని నియోజకవర్గాలలో, నియోజకవర్గానికి 3,500 ఇండ్లు ఇవ్వనున్నామని, 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు కట్టించనున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కింద నెలకు 200 కోట్లు ఖర్చు చేస్తున్నామని, 500 రూపాయలకే ఎల్పిజి కనెక్షన్ ఇస్తున్నామని, పది నెలల్లో 60000 ఉద్యోగాలు ఇచ్చామని, మాల్ వద్ద స్కిల్ యూనివర్సిటీని నిర్మిస్తున్నామని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాల విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ హాస్టల్లు నిర్మిస్తున్నామని ,8 నెలల్లో వీటిని పూర్తి చేయబోతున్నామని తెలిపారు. మూసి వల్ల రోగాల పాలవుతున్న ప్రజలను రక్షించేందుకు తమ ప్రభుత్వం మూసి ప్రక్షాళనకు నడుం బిగించిందని, ఇందులో భాగంగానే మూసిలో ఇల్లు కూలిపోయిన బాధితులకు ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామానికి ఆర్ఆర్బీ రహదారులు వేస్తామని, అందులో భాగంగానే నల్గొండ జిల్లాకు ఆర్ అండ్ బి ద్వారా 516 కోట్ల రూపాయలు కేటాయించమని తెలిపారు. మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి బీటి రోడ్లు వేస్తామని ,మాల్, మర్రిగూడను కింది నుండి 30 వేల కోట్ల రూపాయలతో రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణాన్ని చేపడుతున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించడమే తమ అధ్యయనంఅని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని రహదారులను పూర్తిచేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అంగడిపల్లి పీఏ పల్లి రహదారికి లైనింగ్ చేసి రహదారి నిర్మాణాన్ని పూర్తిచేయాలని ఆయన మంత్రకి విజ్ఞప్తి చేశారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతులకు అండగా ఉండే ప్రభుత్వమని, అన్ని విషయాలలో తాము రైతులకు న్యాయం చేస్తామని ,నూతనంగా ఎంపికైన వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎంపికైన జమున మాధవరెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రైతుల సంక్షేమం కోసం తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. మాజీ శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి జె శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్వయ్య యాదవ్ , తదితరులు మాట్లాడారు.కాగా నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం చేత జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని ఛాయాదేవి ప్రమాణ స్వీకారం చేయించారు.దేవరకొండ మున్సిపల్ చైర్మన్ లక్ష్మయ్య, జిల్లా డీసీసీ బ్యాంక్ అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ శ్రీరాములు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.





# అర్చకుడిపై దాడిని ఖండించిన ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్యవేదిక

**జయభేరి, వరంగల్, అక్టోబర్ 7:**

వరంగల్ నగరంలోని గిర్మాజీపేట గోవిందరాజస్వామి అర్చకుడు వరయోగుల మురళీకృష్ణ స్వామిపై జరిగిన దాడిని ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక తీవ్రంగా ఖండించింది. కొందరు రాజకీయనాయకులు కొంతకాలంగా ఆలయభూములను అన్యాక్రాంతం చేసేందుకు అర్చకులపై దాడులకు తెగబడతున్నారని సమైఖ్యవేదిక ఆగ్రహం వ్యక్తం చేసింది. అనువంశికంగా వస్తున్న ఆలయాల్లో అర్చకులుగా వారే కొనసాగాలని పేర్కొంది. అర్చకుడిపై దాడిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ చింతాకుల అనిల్ కుమార్, సునీల్ ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సమైఖ్య వేదిక డిమాండ్ చేసింది. దాడి జరిగిన ఘటనపై ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శ్రీ తోమాల కొండస్వామి ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటరమణ, ఉపాధ్యక్షులు తిరుకోవెల కేశవ్ కుమార్, కోశాధికారి తోమాల వేణు తదితరులు పాల్గొని అర్చకుడు వరయోగుల మురళీకృష్ణస్వామిపై దాడిని ఖండించారు. ఆలయంలో అనాదిగా కొనసాగుతున్న సాంప్రదాయాన్ని మాత్రమే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. నూతనంగా కొంతమంది అర్చకులను నియమించి వారితోనే చేయించాలని చేస్తున్న కుట్రలను నిలిపివేయాలన్నారు. అనాదిగా దేవుడిని నమ్ముకుని నిత్యదీపారాధన చేస్తున్న అర్చకుల పొట్ట కొట్టొద్దన్నారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖగారి ఆదేశాలను సైతం బేఖాతరు చేయడం పట్ల సమైఖ్యవేదిక సభ్యులు మండిపడ్డారు. అర్చకుడిపై దాడి చేయడమంటే భగవంతునిపై దాడిచేయడమేనన్నారు. స్థానిక ఇంతేజార్ గంజ్ పోలీసులు సైతం అర్చకులు అందజేసిన ఫిర్యాదుపై స్పందించి సదరు నాయకుడిపై చర్యలు తీసుకోవాలన్నారు. కొంతకాలంగా తెలంగాణలోని అనువంశిక ఆలయాల్లో భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, ఇందుకోసం ఆక్రమణదారులు ఎంతటికైనా తెగిడిస్తున్నారన్నారు. ఇటువంటి వారిపై కఠినంగా చర్యలుతీసుకుంటేనే మరో చోట ఇలాంటి ఘటనలు జరగవని తెలిపారు. గోవిందరాజస్వామి ఆలయభూములను కూడా కాపాడాలని కోరారు.

**మంత్రి కొండాసురేఖ దృష్టికి....**

ఈ ఘటనపై ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక రాష్ట్ర మంత్రి కొండా సురేఖగారిని కలిసి వినతిపత్రం ఇస్తామన్నారు. అదే విధంగా తెలంగాణలోని అన్ని దేవాలయాల్లో అర్చకులకు భద్రత కల్పించాలని కోరుతామని చెప్పారు. అనువంశికంగా వచ్చే ఆలయాలభూముల జోలికి వచ్చినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖగారి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక వెల్లడించింది.

# మహ్మాద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**జయభేరి, దేవరకొండ :**




మొహమ్మద్ ప్రవక్త పై అనుచిత వాక్యాలను చేస్తే సహించబోమని, నర్సింగ్ ఆనంద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం దేవరకొండ జామియాతుల్ ఉలేమా,దేవరకొండ యావత్తు ముస్లింల ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహులు కు ఫిర్యాదు చేశారు.ఉత్తర్ ప్రదేశ్ గజియాబాద్ కు చెందిన నర్సింగ్ ఆనంద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ముస్లిం లోకం ఖండిస్తూన్నమన్నారు. ప్రవక్త పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని,పట్టణంలోని మక్కా మసీదు నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ శాంతి ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. పలు ముఫ్తిలు, ఉలేమాలు, యువత, ముస్లింలందరు కలిసి తమ నిరసనలు తెలిపారు. అనంతరం ముఫ్తి జావీద్ హుస్సేన్ ఖాస్మీ, సయ్యద్ అజిమోద్దీన్ మాట్లాడుతూ... ఉత్తర్ ప్రదేశ్ లోని గజియాబాద్ లో ఉన్న నర్సింగ్ ఆనంద్ అనే పూజరి ముస్లింలకు ప్రియమైనటువంటి మహమ్మద్ ప్రవక్త గురించి అవమానకర, తప్పుడు వ్యాఖ్యలు ముస్లిం మైనారిటీల మనస్సులను గాయపరిచే విధంగా ఉన్నాయని అన్నారు. దీనివల్ల శాంతి యుత వాతావరణంలో మత విద్వేషాలు జరిగే ప్రమాదం ఉన్నదని తెలిపారు. మొహమ్మద్ ప్రవక్త పై చేసిన అనుచిత వాక్యాలకు గాను బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడే తీరు పద్ధతులు మార్చుకొని దేశంలో ఉన్న వారంతా కలిసిమెలిసి ఉండే విధంగా చూసే మహారాజ్ లే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకర మన్నారు. ఆయన మాటల్లోనే అశాంతి స్పష్టంగా కనబడుతుందని అన్నారు.అలాంటి వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోని మరొకరు ఇలా చేయకుండా కఠిన చర్యలు చేపట్టాలని మీడియా మరియు పోలీసుల ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ముఫ్తి జావిద్ హుస్సేన్ ఖాస్మి,సయ్యద్ అజీమోద్దీన్,ముఫ్తి రిజ్వాన్, యండి ఇలియస్ పటేల్, ఫారూఖ్ మౌలానా, నజీర్ మౌలానా, ఖాజా మోహినొద్దీన్, అన్సారీ కలీమ్, సాలర్ ఖదీర్, సలీమ్, ఫయాజ్, ఆఫ్రోజ్, జాఫర్ ఖాన్, షబ్బీర్, అలీ మొద్దీన్ మౌలానా, షాదాబ్, ఉమర్ మౌలానా, హాఫిజ్ థాఫిక్, సయ్యద్ దస్తగిర్, దాదాపు వెయ్యి మంది ముస్లింలు పాల్గొన్నారు.

# నిస్సాన్ న్యూ మ్యాగ్నెట్ కారు ఆవిష్కరణ




**జయభేరి, హైదరాబాద్:**

సరికొత్త టెక్నాలజీతో రూపొందించిన నిస్సాన్ న్యూ మ్యాగ్నెట్ కారును నటీమణి వర్షిణి సౌందర్ రాజన్ ఎర్రగడ్డ వైబ్రెంట్ నిస్సాన్ షోరూంలో ఆవిష్కరించారు. ఎండీ సిరాజా బాబూఖాన్ మాట్లాడుతూ.. టెక్నాలజీ, 40 ప్లస్ స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్స్ ఉన్న ఈ కారు ధర అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు.




# పొట్టేల్ నేపథ్యంలో

యువచంద్రకృష్ణ, అనన్య నాగళ్ల లీడ్‌రోల్స్ చేస్తున్న చిత్రం 'పొట్టేల్'. సాహిత్ మోత్కూరి దర్శకుడు. నిశాంక్‌రెడ్డి కుడితి, సురేష్‌కుమార్ సడిగె నిర్మాతలు. ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఈ విషయాన్ని సోమవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా రిలీజ్‌డేట్ పోస్టర్‌ని కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో యువచంద్రకృష్ణ, అనన్య నాగళ్ల, వారితోపాటు ఓ పాప ఉన్నారు. మరో పార్ట్‌లో హీరోని గ్రామస్తులు వెంబడిస్తున్నట్టు కనిపిస్తున్నది. మొత్తంగా కథలోని ఉద్వేగాన్ని పోస్టర్ ఆవిష్కరించిందని చెప్పొచ్చు. అజయ్, ప్రియాంకశర్మ, తనస్వి చౌదరి, నోయల్‌సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మోనిష్ భూపతిరాజు, సంగీతం: శేఖర్‌చంద్ర, నిర్మాణం: నిసా ఎంటైర్టైన్మెంట్స్, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్.



# అమ్మ దాన్ని డీయాక్టివేట్ చేసింది..

'కంట్రోల్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీబిజీగా గడుపుతున్నది బాలీవుడ్ భామ అనన్య పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో నటిగా తన మనసులోని కోరికలను బయటపెట్టింది అనన్య. 'కెరీర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకూ చాలా జానర్లలో నటించాను. కానీ రొమాంటిక్ సినిమాలు, హారర్ సినిమాలు, బయోపిక్‌లు ఇప్పటివరకూ చేయలేదు. ఆ తరహా కథలు వస్తే మాత్రం వదులుకోను. అలాగే.. కరణ్‌జోహార్ 'రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ' సినిమాలో ఓ చిన్న పాత్ర చేశాను. అలా కాకుండా ఆయన దర్శకత్వంలో పూర్తిస్థాయి హీరోయిన్‌గా నటించాలని ఉంది. బాలీవుడ్‌లో నాకిష్టమైన డైరెక్టర్ సంజయ్‌లీలా బన్సాలీ. ఆయన సినిమాలో ఛాన్స్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నా. మరి ఈ కోరికలన్నీ ఎప్పటికి తీరతాయో చూడాలి. ప్రస్తుతానికైతే కెరీర్ పరంగా బిజీగా ఉన్నా.' అని చెప్పింది అనన్య. ఇంకా తన సోషల్ మీడియా అకౌంట్ గురించి కూడా మాట్లాడుతూ 'చిన్నప్పుడు ఫేస్‌బుక్ అకౌంట్ ఓపెన్ చేస్తే మా అమ్మ దాన్ని డీ యాక్టివేట్ చేసింది. 18ఏండ్లు నిండాక మళ్లీ సోషల్‌మీడియాలోకి వచ్చాను. సమయం దొరికినప్పుడు సోషల్ మీడియా ద్వారా అభిమానులతో అభిప్రాయాలు పంచుకుంటూ ఉంటా.' అని చెప్పింది





# సూర్య ఇంటెన్స్ అవతార్..

తమిళ హీరో సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో రూపొందుతోన్న 'సూర్య44'(వర్కింగ్ టైటిల్) చిత్రం షూటింగ్ పూర్తి చేసుకున్నది. సూర్య పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఈ సినిమా గ్లింప్స్‌ని మేకర్స్ విడుదల చేశారు. సూర్య ఫ్రెంచ్ గడ్డంతో, ఇంటెన్స్ అవతార్‌లో కనిపిస్తున్నారు. ఇది మాస్ యాక్షన్ ఎంటైర్టెనర్ అని ఈ గ్లింప్స్ చెబుతున్నది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నవి.

త్వరలో ప్రమోషన్స్ ప్రారంభిస్తామని మేకర్స్ తెలిపారు. సూర్య, జ్యోతిక ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మాస్ ఎంటైర్టెనర్‌లో పూజా హెగ్డే కథానాయిక. జయరామ్, కరుణాకరన్, జోజు జార్జ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: శ్రేయాస్ కృష్ణ, సంగీతం: సంతోష్ నారాయణన్, సహనిర్మాతలు: రాజశేఖర్ కర్పూర సుందరపాండియన్, కార్తికేయ సంతానం, నిర్మాణం: 2డి ఎంటైర్టైన్మెంట్స్.

# క్రేజీ ప్రాజెక్ట్.. పరశురామ్ దర్శకత్వంలో సిద్ధూ జొన్నలగడ్డ?

టిల్లూ ఫ్రాంచైజీతో ఒక్కసారిగా స్టార్ హీరోల జాబితాలో చేరిపోయాడు సిద్ధూ జొన్నలగడ్డ. ముఖ్యంగా 'టిల్లూ స్కేర్' చిత్రంతో వందకోట్ల హీరోగా అవతరించాడు తను. ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ సినిమాతోపాటు నీరజ కోన దర్శకత్వంలో 'తెలుసుకదా' అనే సినిమా చేస్తున్నాడు సిద్ధు.వీటి తర్వాత 'టిల్లూ క్యూబ్' కూడా ఉంటుందని ఆయన ఇండైరెక్ట్‌గా మీడియాకు హింట్ కూడా ఇచ్చారు. ఇదిలావుంటే.. సిద్ధూ కథానాయకుడిగా ఓ క్రేజీ ప్రాజెక్ట్ పట్టాలెక్కనున్నట్టు ఫిల్మ్ సర్కిల్స్‌లో వార్త బలంగా వినిపిస్తున్నది.

ఈ సినిమాకు పరశురామ్ దర్శకత్వం వహిస్తారట. దిల్‌రాజు బ్యానర్‌లో ఈ సినిమా రూపొందే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది. సిద్ధుతో ఓ సినిమా చేస్తానని దిల్‌రాజు ఇప్పటికే ప్రకటించి ఉన్నారు. ఆ సినిమా ఇదేనని టాక్. ప్రస్తుతం సిద్ధు చేస్తున్న రెండు సినిమాల షూటింగులు పూర్తయ్యాక, ఈ సినిమా సెట్స్‌కి వెళ్తుందట. ఈ సినిమా తర్వాత 'టిల్లూ క్యూబ్' ఉంటుందని తెలుస్తున్నది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com